దుష్ట సంహారిణి.. శక్తి స్వరూపిణి

దసరా నవరాత్రులు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని మండపాల్లో కొలువైన అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది.

– ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ల బృందం


శంకరమఠంలో రాజరాజేశ్వరిగా శారదాంబ


నల్లకుంటలో మదర్ డెయిరీ పార్క్‌లో.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పూజలు


అంబర్‌పేటలో మహిషాసురమర్దినిగా..


న్యూరామాలయం యాగశాలలో మహా పూర్ణాహుతి


చిక్కడపల్లిలో శక్తిసేన యువజన సంఘం ఆధ్వర్యంలో..


బతుకమ్మ కుంటలో..


సాయి కృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో ఆసుపత్రిలో..


చండీహోమంలో కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ దంపతులు


చిక్కడపల్లిలోని నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోమం నిర్వహిస్తున్న నిర్వాహకులు


చిక్కడపల్లి పీఎస్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న ఏసీపీ రమేష్‌కుమార్


జైస్వాల్ గార్డెన్‌లో.. నిర్వాహకులు రమేశ్ తదితరులు


ముషీరాబాద్‌లో..


భోలక్‌పూర్‌లో..


ముషీరాబాద్‌లోని దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి, సరిగిరి శ్యామ్, రేశం మల్లేష్


న్యూనల్లకుంట సరస్వతి నగర్ పార్క్‌లో చండీహోమం


న్యూరామాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు


అశోక్‌నగర్ యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


అష్టైశ్వర్య అమ్మవారి పూజలో ఆలయ కమిటీ అధ్యక్షురాలు ఉమాదేవి శ్యామ్‌రావు


అంబర్‌పేట మహంకాళి ఆలయంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు పూజలు

నేడు జమ్మి పూజ

ముషీరాబాద్: వాసవి కన్యకా పరమేశ్వరి కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా అడిక్‌మెట్ డివిజన్ బాలాజీనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు సాయంత్రం 5.30 గంటలకు జమ్మి పూజ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సుధాకర్‌గుప్తా తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పేదలకు దుస్తుల వితరణ


పేద దంపతులకు దుస్తులు అందజేస్తున్న సంగీత విద్వాంసుడు పోపూరి శ్రీనివాస శర్మ, యశస్విని

నల్లకుంట: దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం నల్లకుంట శివం సిండికేట్ బ్యాంక్ చౌరస్తా సమీపంలోని శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో పేదలకు నూతన దుస్తులు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు, పిండి వంటలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్, పంచశత వీణాగాన రత్న పోపూరి శ్రీనివాస శర్మ సమపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్ దంపతులకు దుస్తులు అందజేశారు. అలాగే చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు, పిండి వంటలు అందజేసి సరదాగా వారితో గడిపారు. ఈ కార్యక్రమంలో సంగీత విద్యాలయం సంగీతం అధ్యాపకులు తేజస్విని, యశస్విని పాల్గొన్నారు.

దసరా వేడుకలకు సర్వం సిద్ధం



అంబర్‌పేట: అంబర్‌పేటలో ఘనంగా నిర్వహించే దసరా ఏర్పాట్లు పూర్తయ్యాయి. దశబ్దాలుగా సంప్రదాయంగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు శనివారం నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేశారు. అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు వేలాదిగా ప్రజలు హాజరవుతారు. దండియా నృత్యాలు, రావణా దహనం, రంగు రంగుల టపాసులను గాల్లో పేల్చడం వంటి కార్యక్రమంలో దసరా వేడుకలను వైభవంగా నిర్వహించనున్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్ గొప్ప వీరుడని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో భగత్‌సింగ్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రవిచారి మాట్లాడుతూ.. దేశం కోసం భగత్‌సింగ్ చేసిన త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకుని పేదల సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రమేష్‌రాం, ఉపేందర్, శ్రీను, వేణు, బెజవాడ రవి, ఉమామహేశ్, సతీష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రవిచారి

మత సామరస్యాన్ని కాపాడాలి

ఎమ్మెల్యే ముఠా గోపాల్



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: దేశంలో ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన మండపంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. దుర్గామాత అమ్మవారి అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేక్, రాజేంద్రప్రసాద్ గౌడ్, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, బంగ్లా రాజ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


రామమూర్తి

నల్లకుంట: వ్యక్తి అదృశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అడ్మిన్ ఎస్సై జె.శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. పెయింటర్‌గా పనిచేస్తున్న బుడిద రామమూర్తి (36), భార్య మాధవి, ఇద్దరు పిల్లలతో కలిసి నల్లకుంట నర్సింహ బస్తీలో నివాసముంటున్నాడు. ఈ నెల 10న ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన రామమూర్తి తిరిగి రాలేదు. సాయంత్రం 4 గంటల సమయంలో మాధవి తన భర్తకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. కుటుంబ సభ్యులు అన్ని చోట్ల ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. ఆందోళన చెందిన భార్య మాధవి శుక్రవారం సాయంత్రం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న సాయిబాబా పుణ్యతిథి మహోత్సవాలు


తిలక్‌నగర్ సాయిబాబా మందిరంలో.. ఆలయ కమిటీ ప్రతినిధి జేబీ.శ్యామ్‌రావు, కాంగ్రెస్ నేతలు


బాగ్ అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా మందిరంలో సాయి సచ్చరిత్ర పారాయణ చేస్తున్న భక్తులు

నల్లకుంట: బాగ్ అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా మందిరంలో సాయిబాబా 106వ పుణ్యతిథి (మహా సమాధి) మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం బాబాకు మంగళ స్నానం చేయించి కాకడ హారతి ఇచ్చారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు సంస్థాన్ పారాయణ బృందంతో శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ నిర్వహించారు.

నేడు పుణ్యతిథి..

ఉత్సవాల్లో శనివారం బాబా పుణ్యతిథి మహోత్సవం ఉంటుందని షిరిడీ సాయిబాబా సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన అనంతరం బాబాకు కాకడ హారతి, 8 గంటలకు అన్నదానం, అనంతరం శ్రీసాయి సచ్చరిత్ర పఠనం ఉంటుందని చెప్పారు. సాయంత్రం 4.30 గంటలకు జమ్మి పూజ, 5.30 గంటలకు 106 దీపాల అలంకరణ ఉంటుందని, రాత్రి శేజ్ హారతి ఉండదని, భక్తుల సౌకర్యార్థం మరుసటి రోజు వరకు ఆలయం తెరిచే ఉంటుందన్నారు. పుణ్యతిథి మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని సంస్థాన ప్రతినిధులు కోరారు.

తిలక్‌నగర్ బాబా మందిరంలో..

సాయిబాబా పుణ్య తిథిని పురస్కరించుకొని శుక్రవారం నల్లకుంట తిలక్‌నగర్ గాంధీ బొమ్మ సమీపంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో శుక్రవారం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షురాలు ఉమాదేవి శ్యామ్ రావు, ఆలయ ధర్మకర్త జేబీ. శ్యామ్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. హరినాథ్ రెడ్డి, సీహెచ్. మురళీ కృష్ణ, శరత్, అడ్వకేట్ విశ్వేశర రావు తదితరులు పాల్గొన్నారు.